www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 26 | ఫిబ్రవరి | 2026
పేజీలు : 8

అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

2 లో

రేషన్ షాపులపై నిఘా..!

-చౌక దుకాణాలు, గోదాములు తనిఖీ చేసేందుకు సివిల్ సప్లై విజిలెన్స్ ప్లాన్

-తనిఖీలో అక్రమాలు బయటపడితే డీలర్ షిప్ రద్దు

-రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు

ప్రజాపక్షం/ కొత్తగూడెం : పేదలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా జిల్లాలో రేషన్ షాపులపై పౌరసరఫరాల శాఖ నిఘా పెట్టింది. ఇందుకోసం నెలకు రెండు సార్లు రేషన్ దుకాణాలు, గోదాములు తనిఖీ చేసేందుకు విజిలెన్స్ రంగం సిద్ధం చేయనుంది. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి చౌక దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తుంటే, ఆ బియ్యం పక్కదారి పడుతున్నట్లు వస్తున్న అనేక ఆరోపణల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ దాడులు చేయనున్నట్లు తెలుస్తోంది. వేరే ప్రాంతాలకు పీడీఎస్ బియ్యాన్ని చేరవేసే దళారులకు సహకరించే డీలర్లకు చెక్ పెట్టబోతున్నట్లు వినికిడి. విజిలెన్స్ తనిఖీలో అక్రమాలు బయటపడితే వారి డీలర్ షిప్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గత ఏడాది కాలంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సుమారు 2000 క్వింటాళ్ల రేషన్ బియ్యం విజిలెన్స్ తనిఖీలో పట్టుబడిన విషయం తెలిసిందే. రేషన్ బియ్యం అక్రమంగా తరలింపు వెనుక పెద్ద

మిగతా 2లో..

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

-విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

-పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గాంధీచౌక్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నా పత్రాల భద్రత, హాల్‌టికెట్ల పరిశీలన ప్రక్రియలను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీటిని సరఫరా చేయాలని, పరీక్షా కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలన్నారు. పరీక్షా గదుల్లో వెలుతురు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ

మిగతా 2లో..

పునరావాసం కల్పించాలని
బాధితులు ఆందోళన

-పోలీసులు, బాధితుల మధ్య తోపులాట

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పునరావాసం కల్పించి తమను ఆదుకోవాలని కోరుతూ వెలుగుమట్ల భూ దాన్ బాధితుల ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు, బాధితుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. వెలుగుమట్ల ప్రాంతంలో భూదాన్ భూముల్లో వేసుకున్న గుడిసెలను తొలగించి సామాన్లను ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్, టిటిడిసి భవన్‌కు తరలించారు. అక్కడకు చేరుకున్న బాధితులు తమకు పునరావాసం కల్పించాలని కోరుతూ వైరా రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఎటువంటి సమాచారం లేకుండా పేదలమైన తమపై ప్రభుత్వం కనికరం చూపకుండా గుడిసెలు కూల్చివేయడం దుర్మార్గమన్నారు.

మిగతా 2లో..

కాంగ్రెస్ పేదల పక్షపాతి

-భూదాన్ భూములపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం

-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని భూదాన్ భూములపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేయడం తగదని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అక్కడ పేదలు ఉంటే ప్రభుత్వం వారికి తగిన న్యాయం చేస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. భూదాన్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తుంది తప్ప ప్రైవేటు కంపెనీలకు అప్పగించడానికి కాదన్నారు.

మిగతా 2లో..

రేషన్ షాపులపై నిఘా..!

(మొదటిపేజీ తరువాయి)

ముఠా ఉందని అంచనాకి వచ్చిన అధికారులు ఆ వ్యవహారానికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా 3,24,917 రేషన్ కార్డులు ఉండగా 9,58,369 మంది లబ్దిదారులకు 61121.87 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ప్రతి నెలా అందజేస్తున్నారు. పేదలే కాకుండా బడా బాబులు, బహుళ అంతస్తుదారులు రేషన్ కార్డులను అక్రమ మార్గంలో పొందారని, ఈ తరహా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 10శాతం నుండి 20శాతం రేషన్ కార్డులు ఉన్నాయంటూ ప్రచారం సాగుతోంది. చాలా మంది రేషన్ షాపుల ద్వారా పొందే సన్నబియ్యాన్ని తీసుకెళ్లకుండా అక్కడే రేషన్ డీలర్లకు కిలో రూ 12 నుండి 15 చొప్పున అమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్రమ రేషన్ కార్డులు పొందిన వారు అనేక మంది ఉన్నారనే వాస్తవం అధికారులకు తెలిసినప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆ దిశగా చర్యలు చేపట్టలేకపోతున్నట్లు వినికిడి.

అత్యంత గోప్యత...

విజిలెన్స్ అధికారులు రేషన్ షాపులు గోదాములపై చేసే తనిఖీ వ్యవహారాన్ని అత్యంత గోప్యంగా ఉండే అవకాశం ఉన్నట్లు సమాచారం ముందస్తుగానే తనిఖీల వ్యవహారం బయటకు పొక్కితే అది రేషన్ డీలర్ల వరకు చేరి వారు అప్రమత్తమయ్యే ప్రమాదం ఉందని భావించి, తనిఖీ చేసే వివరాలను అధికారులు గోప్యంగా ఉంచనున్నారు. సరాసరి డీర్ల వద్దకు వెళ్లే వరకు ఎటువైపు వెళ్తున్నామో చెప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేయనున్నారు. అక్రమాలకు చెక్కు పెట్టి రేషన్ బియ్యం దళారుల పాలు కాకుండా చేయడంతో పాటు విద్యార్థుల సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్నం భోజనం పథకం, అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన బియ్యం పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

సక్రమంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించ రాదని తెలిపారు. సిసి కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ 1పరీక్షకు జనరల్ ఓకేషనల్ కలిపి 18,258 మంది హాజరు కావాల్సి ఉండగా 17,667 మంది విద్యార్థులు హాజరయ్యారని 591 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఎక్కడ మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పునరావాసం కల్పించాలని బాధితులు ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యామ్నాయంగా ఇండ్ల స్థలాలు కానీ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు కానీ కేటాయించాలని కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని ఆందోళనను విరమింపజేసేందుకు ప్రయత్నించారు. దీనితో బాధితులు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. కొద్దిసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

అర్హులైన వారికి న్యాయం చేస్తాం : ఆర్డీవో

ఇండ్లు కోల్పోయిన వారిలో అర్హులు ఉంటే ప్రభుత్వ పరంగా న్యాయం చేస్తామని ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు తెలిపారు. ఆందోళన సమాచారం తెలుసుకున్న ఆర్డీవో నర్సింహారావు, ఏసిపి రమణ మూర్తి బాధితులతో మాట్లాడారు. గుడిసెలు తొలగించే సమయంలోనే అక్కడ నివసించే వారి పేర్లు నమోదు చేసుకున్నామని, అక్కడ ఇవ్వని వారి పేర్లను తీసుకుని అందులో అర్హులైన వారు ఉంటే వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీనితో బాధితులు ఆందోళనను విరమించారు.

అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/ చింతకాని : గ్రామ పంచాయతీ ఎన్నికల తర్వాత బస్వాపురంలో జరుగుతున్న అరాచక సంఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు బస్వాపురం గ్రామానికి చెందిన ఆవుల సైదమ్మకు సంబంధించిన వరిగడ్డి వామును సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారు. ఈ ఘటనలో 12 ట్రక్కుల వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. ఇట్టి విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి బుధవారం బస్వాపురం వెళ్లి సైదమ్మను పరామర్శించారు. ఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయిన తర్వాత గ్రామంలో ఇంటి ఆవరణలో ఉంచిన కారు టైర్లు దొంగిలించడం, గొర్రెల అపహరణ ఇలాంటి ఘటనలకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. గ్రామస్తులు వరిగడ్డి వాము దగ్ధమయ్యే సమయంలో పశువులను కాపాడి ఉండకపోతే పెద్ద ఎత్తున నష్టం వాటిల్లేదన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా చర్యలకు పాల్పడుతున్న వారిని ప్రోత్సహించడం సిగ్గు చేటన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి దుండగులను కఠినంగా శిక్షించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల నర్సింహారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపూడి రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్‌రావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నాయకులు బొడ్డు కొండలరావు, ఉప సర్పంచ్ చంద్రకాని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్ లీలామోహన్ జీవితం ఆదర్శం

-వర్ధంతి సభలో పోటు రంగారావు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రజల పక్షాన నిలబడి పనిచేసిన వాళ్లు భౌతికంగా లేకపోయినా సమాజంలో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని ఇందుకు ఇంజనీర్ లీలామోహన్ జీవితం ఆదర్శమని సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. ఖమ్మం అన్నం ఫౌండేషన్ అనాథశ్రమంలో బుధవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు మురారి లీలామోహన్ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో పోటు రంగారావు పాల్గొని మాట్లాడారు. లీలా మోహన్ ఇంజనీర్‌గా ప్రజలకు సేవలు అందిస్తూనే మరోవైపు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేయూతనిచ్చేవారని కొనియాడారు. చిన్న వయస్సులోనే లీలామోహన్ దూరమైనప్పటికీ ఆయన సేవలను కొనసాగించడం ద్వారా ఆయన ఆశయాలను నెరవేర్చిన వారమవుతామన్నారు. సభ అనంతరం అనాథశ్రమంలో అన్నదానం చేశారు. లీలా మోహన్ మిత్రబృంద సభ్యులైన సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్ తెనాలి సుబ్బారావు, నాగులమీరా, అన్నం ఫౌండేషన్ బాధ్యులు అన్నం శ్రీనివాసరావు, పాత్రికేయులు బొల్లం శ్రీను, కనకం సైదులు, వెన్నబోయిన సాంబశివరావు, ప్రశాంత్, శెట్టి రజనికాంత్, బి. ఉదయ్, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, జి. రమేష్‌బాబు, కె. రాంబాబు, బి.శేఖర్, పేరబోయిన తిరుపతిరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేదల పక్షపాతి

(మొదటిపేజీ తరువాయి)

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ భూదాన్ భూముల ఆక్రమణదారులను ఖాళీ చేయించేందుకు ప్రయత్నించడం జరిగిందని అప్పుడు కోర్టు స్టే ఇచ్చిందన్నారు. ఇప్పుడు సిసిఎల్ఎ కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఖాళీ చేయించిందన్నారు. గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న 10 మందికి తప్ప మిగిలిన వారికి కోర్టు స్టే ఇవ్వలేదని ఆ 10 మంది ఇండ్లను వదిలేసి మిగిలిన ఆక్రమణదారులను ఖాళీ చేయించడం జరిగిందన్నారు. భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఉందని గతం ప్రభుత్వంలో ఉన్న మంత్రి కూడా ఖాళీ చేయించే ప్రయత్నం చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలను మరిచి రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై బిఆర్ఎస్ నాయకులు బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని వాటిని మానుకోవాలని హితవు పలికారు. గుడిసెలు కోల్పోయిన వారిలో అర్హులైన పేదలు ఉంటే ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందన్నారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుల మాట విని కేటిఆర్ ఖమ్మం వచ్చి బాధితులను పరామర్శిస్తే అబాసు పాలవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తదితరులు పాల్గొన్నారు. వెలుగు మట్ల భూముల్లో నివాసం కోల్పోయిన 30 కుటుంబాలు కాంగ్రెస్ కార్యాలయంకు వచ్చి అర్హులైన వారికి ప్రభుత్వం తరుపున లబ్ది చేకూర్చాలని కాంగ్రెస్ నాయకులకు వినతి పత్రం సమర్పించారు.

భద్రతే లక్ష్యం : సిపి

ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అన్నారు. రెండవ విడత'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక పోలీసు కల్యాణ మండపంలో ఆటోడ్రైవర్లుతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.రోడ్డు భద్రతా నియమాలపై అవగాహనలోపం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. నిర్ణీత వేగంతో ప్రయాణం చేస్తే తమ ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, అతివేగం, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపటం, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకపోవడం వంటి మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు కారణమని నివేదికలు తెలుపుతున్నాయన్నారు. సురక్షిత ప్రయాణం.. సంతోషకర గమ్యం ' అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని ఆయ న పిలుపునిచ్చారు. అరైవ్ అలైవ్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయరహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే బస్టాండ్‌లు, దేవాలయాలు, ఫంక్షన్‌హాల్స్, ప్రార్థనా మందిరాలు, అనుపత్రులు, కళాశాలలు, పాఠశాలలు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి భాధ్యతే కాదని అందరి బాధ్యత అన్నారు. సమాజం మొత్తం కలిసికట్టుగా ముందుకు వస్తేనే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. 'అరైవ్‌అలైన్' ఒక ఉద్యమంలా మారాలని అదే లక్ష్యంతో ఈ అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు సిపి పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరులను ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమని అన్నారు. ఈ సదస్సులో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, ఇన్స్‌స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై పట్టు ఉండాలి

ప్రజాపక్షం/ఖమ్మం : మండల పరిధిలోని గుంటుపల్లిగోపవరం ప్రభుత్వ పాఠశాలలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ఎం.రాంప్రదీప్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ పాఠ్యాంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి ప్రాథమిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాలల్లో ఉన్న పాఠాలను క్షుణ్ణంగా చదవడంతో పాటు చిన్నతనం నుంచే వార్తలు వినడం, జికె పుస్తకాలు చదవడం ద్వారా ప్రాథమిక అంశాలపై పట్టు వస్తుందని తెలిపారు. జంక్ ఫుడ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అమలు అవుతున్న ఎవిరి చైల్డ్ రీడ్స్ ప్రోగ్రాం బాగుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన బెంచీలను వచ్చే విద్యాసంవత్సరం నాటికి దాతల సహకారంతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు రోడ్డు సేఫ్టీ అందరి బాధ్యత

-ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు
-రోడ్డు భద్రతా పనులను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి స్పష్టమైన మార్పు తీసుకు రావాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డాటాబేస్ ఆధారంగా జిల్లాలో గుర్తించిన ముఖ్యమైన 30 ప్రమాద ప్రాంతాలలో చేపట్టిన రోడ్డు భద్రతా పనుల్లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీలోని వెంకటగిరిక్రాస్ రోడ్డు, కోదాడ క్రాస్ రోడ్డు, వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం జంక్షన్ ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత తో కలిసి రోడ్డు భద్రతా పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు, కొత్త బస్టాండ్, ఎన్‌టిఆర్ సర్కిల్, బల్లేపల్లి సెంటర్, రఘునాథపాలెం ఆపిల్ సర్కిల్ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి రోడ్డు భద్రతా పురోగతి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివరించవచ్చునని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న 30 బ్లాక్ స్పాట్స్‌ను శాస్త్రీయంగా గుర్తించి అక్కడ స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టామని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్‌బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు పాదాచారుల మార్గాలు, రోడ్ స్టడ్స్, క్యాట్ ఐస్, సోలార్ బ్లింకర్స్, క్రాష్ బారియర్స్, థర్మోప్లాస్టిక్ లైన్ మార్కింగ్ వంటి భద్రతా చర్యలు సమగ్రంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై గ్లో స్లో వైట్ పెయింట్ వేయడం, స్కూల్ జోన్ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు సరిగ్గా నిర్మించడం వంటి చర్యలు ప్రజల్లో అప్రమత్తత పెంచుతాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్ డేటాను సమీక్షించి ప్రమాదాల ప్రధాన కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే 15 రోజుల్లోనే మార్పు కనిపించేలా అధికారులు పనిచేయాలన్నారు. పనులు పూర్తి చేయడమే కాదు నాణ్యతను కూడా నిర్ధారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర పరిధిలో నూతన రహదారుల నిర్మాణంలో డ్రైనేజీ వ్యవస్థను తప్పనిసరిగా కల్పించాలని, అవసరమైన ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టాలని, వర్షాకాలంలో రోడ్డు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి నూతన పాలక వర్గ అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమైందన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, యువత స్పీడ్‌పై నియంత్రణ ఉండకపోవడం వలన డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు భద్రత చర్యలతో పాటు ప్రజల సహకారంతో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్ఈ యాకోబ్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, నేషనల్ హైవే పిడి దివ్య, ఈఈ యుగంధర్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ అనిల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

డిఫాల్ట్ రైస్‌మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు

-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రభుత్వానికి సంబంధించిన ధాన్య కస్టమ్ మిల్లింగ్ (సిఎంఆర్)లో ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ చేసిన రైసు మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంలోని శ్రీ సత్యనారాయణ సిల్కీ స్వార్టెక్స్ రైస్‌మిల్ యాజమాన్యాం 2021 22 ఖరీఫ్, 2022 23 ఖరీఫ్, రబీ, 2023 24 ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వానికి బియ్యం అందజేయడంలో విఫలమై రూ.9.49 కోట్లు అసలు బకాయి ఉండగా పెనాల్టితో కలిపి రూ.13.84 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు మేనేజింగ్ భాగస్వామి కన్నెటి జ్యోతి, మామిడాలి మానస లపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడిందన్నారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని వెంకటేశ్వర రైస్‌మిల్ 2022 23 ఖరీఫ్, రబీ సీజన్లలో రూ.7.59 కోట్లు అసలు బకాయి కలిగి ఉండగా పెనాల్టితో కలిపి రూ.10.88 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. మిల్లు యజమాని మేకల రామారావుపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం, నిధుల పరిరక్షణలో రాజీ పడబోమని డిఫాల్ట్ చేసే మిల్లర్లపై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. బకాయిల వసూలు చర్యలు వేగవంతం చేయడంతో పాటు సంబంధిత శాఖల ద్వారా తదుపరి విచారణ కొనసాగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ మండలంలో అకాల వర్షంతో మొక్కజొన్న, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు డిమాండ్ చేశారు. బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగితే మేము అండగా ఉంటామని రైతులను పట్టించుకునే నాధుడేలేరని విమర్శించారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అకాల వర్షాలకు పెద్ద ఎత్తున మొక్కజొన్న, మిర్చి సాగు రైతులు నష్టం జరిగితే స్వయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ చింతకాని మండలం, బోనకల్ మండలంలోని రావినూతల వచ్చి రైతులతో మాట్లాడి నష్టపోయిన పంటలను చూసి రైతులకు నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. రైతు పక్షపాతి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు సాగు చేసిన పంటలకు నష్టం జరిగి రైతులు అల్లాడిపోతున్న తరుణంలో కనీసం ఓదార్చే నాధుడే లేని దౌర్భాగ్యమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని, ఇప్పటికైనా రైతాంగం సరైన ఆలోచన చేసి ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, సిపిఎం నాయకులు పారుపల్లి చెందు, వంగల కృష్ణ, జెర్రిపోతుల రవి, స్వామి దాస్, రాపల్లి గ్రామ ఉపసర్పంచ్ గంగదేవల రామకృష్ణ, గుడిద శ్రీరామ్, నాగేశ్వరరావు, వెంకట్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాపక్షం/కొణిజర్ల : గత రెండు రోజుల క్రితం అర్ధరాత్రి ఊహించన విధంగా ఒకేసారి గాలిదుమారంతో భారీ వర్షం రావడంతో రైతులు తేరుకునే లోపే భారీ నష్టం వాటిల్లిందని ప్రభుత్వం మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు అన్నారు. బుధవారం రైతులతో కలిసి మండలకేంద్రం కొణిజర్లలో అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సుమారు పదినుంచి పదిహేను రోజుల్లో కోతకువచ్చే దశలో ఉన్న మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగిందని తెలిపారు. కల్లాలో ఆరబోసిన లక్షలాది రూపాయల మిర్చికూడా తడిసిపోవడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతునారని అన్నారు. ప్రతియేటా ప్రకృతి రైతులపై పగపడుతందని లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి తీరా నోటికాడికి వచ్చిన పంటను వరుణుడు దెబ్బతీస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరం మొక్కజొన్న పంటకు సుమారు రూ 40 వేల నుంచి 50 వేల వరకు పెట్టుబడి పెట్టారని దీనిని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

ఆకస్మికంగా బోనకల్ పిహెచ్‌సి తనిఖీ

ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ పిహెచ్‌సిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రామారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఫార్మసీ స్టోర్‌ను తనిఖీ చేశారు. మందుల స్టాక్ వివరాలను, నార్మల్ డెలవరీల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చిన రోగులను వివరాలను అడిగి ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను ఈనెల ఆఖరిలోపు పూర్తి చేయించాలని సూచించారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్(టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్)ను సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని పరిసరాలను, వంట గది, స్టోర్ రూమ్ పరిశుభ్రతను తనిఖీ చేశారు. వంట చేసే వారికి తగిన సూచనలు ఇచ్చారు. పిల్లలతో మాట్లాడి ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు మంచిగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ఎంఓ ఉదయశ్రీ, అనూష, నర్సింగ్ ఆఫీసర్లు రాధాలత, పద్మావతి, టిఎస్‌డబ్ల్యూర్ఎస్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

బోనకల్ మండలంలో విద్యుత్ శాఖ సిఎండి పర్యటన

ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ మండలంలో విద్యుత్‌శాఖ సిఎండి కర్నాటి వరణ్‌రెడ్డి బుధవారం పర్యటించారు. మండలంలోని చిరునోముల, బోనకల్, కలకోట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పర్యటించి సౌరవిద్యుత్ విధానాన్ని వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో అమలవుతున్న విద్యుత్ సరఫరా విధానం, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాట్లు, లబ్ధిదారుల వివరాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ టి.మనోహర్, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బోనకల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా గుర్రం సుధీర్

ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ మండల ఎమ్మార్వో సెలవుపై వెళ్లిన నేపథ్యంలో ఇన్‌చార్జి ఎమ్మార్వోగా గుర్రం సుధీర్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల కార్యాలయానికి వచ్చిన ఆయన సిబ్బందితో సమావేశమై ప్రస్తుత పరిపాలనా అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సంబంధిత సేవలు ప్రజలకు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకుంటామని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, భూ వివాదాలు, పత్రాలు జారీ తదితర అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలవ్వాలనే దిశగా అధికారులకు సూచనలు చేశారు. మండల ప్రజలు తమ సమస్యలు కార్యాలయంలో నమోదు చేసుకోవాలని, పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని గుర్రం సుధీర్ తెలిపారు.

నూతన ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన

-వైద్య పరికరాలందజేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో కలిసి ఆసుపత్రి సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి సేవలను మరింత బలోపేతం చేసే దిశగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో విలువైన వైద్య పరికరాలను నూతన ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రావాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఆసుపత్రి సూపరింటెండెంట్ సురేష్ నాయక్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఇనపనూరి కుమారి, ఫయాజ్, మొరిశెట్టి సాంబశివరావు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి

ప్రజాపక్షం/బూర్గంపాడు: విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని కృష్ణసాగర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు అన్నారు. బుధవారం కృష్ణసాగర్ ఎస్టీ కాలనీ లోని ఎంపీపీఎస్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు సమయానికి భోజనం వడ్డించాలని ఉపాధ్యాయులకు, వంట సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండూ ముఖ్యమైనవని, పాఠశాలలో భోజనం నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని అన్నారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి, విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. భోజనం రుచిగా ఉందని, మెనూ ప్రకారం పోషకాహారం అందిస్తున్నందుకు హెచ్‌ఎం కోటేశ్వర రావు, ఉపాధ్యాయులు భీముడు, వంట సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఆరవ వార్డు సభ్యులు గుండి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

పోడు భూమి సమస్యపై ఎమ్మెల్యే పాయం ప్రత్యేక చొరవ

ప్రజాపక్షం/మణుగూరుః మండల పరిధి లోని కట్టు మల్లారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూమి సమస్యపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫారెస్ట్ అధికారులను క్యాంపు కార్యాలయానికి పిలిపించి సమస్యను సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన పరిధిలో పరిష్కారం కనుగొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, గ్రామ సర్పంచ్ జిగిడి ప్రసాద్ , కుంజా వీరభద్రం, కొర్సా చంద్రయ్య, కొర్సా వెంకటేశ్ , కుంజా ప్రసాద్, మడకం లక్ష్మయ్య, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల హక్కులు పరిరక్షించేందుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యపై స్పందించి చొరవ చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

ప్రజాపక్షం/సత్తుపల్లిః పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు బుధవారం విద్యుత్ శాఖ అధికారులు మరమ్మత్తులు నిర్వహించారు. విద్యుత్ శాఖ ఏఈ శరత్ ఆధ్వర్యంలో, లైన్ ఇన్‌స్పెక్టర్ పూర్ణచందర్ పర్యవేక్షణలో ఈ పనులు చేపట్టారు. లో ఓల్టేజ్ సమస్యతో పాటు విద్యుత్ సరఫరాలో తరచూ జరుగుతున్న పవర్ అప్ అండ్ డౌన్ సమస్యలను నివారించేందుకు ట్రాన్స్‌ఫార్మర్‌కు అవసరమైన మరమ్మత్తులు చేసి, మూడు ఫేజ్‌లలో సమానంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అత్యవసర విద్యుత్ సమస్యలు తలెత్తిన సమయంలో 1912 నంబర్‌కు ఫోన్ చేయాలని వినియోగదారులను వారు సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ బలరాం, మస్తాన్ తదితరులున్నారు.

పేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరింది..

ఎమ్మెల్యే రాగమయి దయానంద్

ప్రజాపక్షం/సత్తుపల్లిః పేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిందని, పేదల సొంతింటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి లకు కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే రాగమయి దయానంద్. బుధవారం మండల పరిదిలోని రామగోవిందపురం గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరై గాయం రమేష్‌భాగ్యలక్ష్మి దంపతులు, జక్కా సురేష్ జ్యోతి దంపతుల కొత్త ఇండ్లను రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం నిర్వహించారు. అనంతరం గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రజల తరఫున ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సర్పంచ్ మౌనిక నరేంద్ర రెడ్డి, తోట రాజేష్‌తో పాటు రామగోవిందపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విచ్చలవిడిగా బెల్టు షాపులు..!

-బెల్ట్ దందాలో అనుకూలంగా ఉంటే సరే..
-లేకుంటే అంతేసంగతులు
- ఎక్సైజ్ అధికారులు రూటే సపరేటు

ప్రజాపక్షం/వైరాః వైరా ఎక్సైజ్ అధికారుల రూటే సపరేటు అని చెప్ప వచ్చు. ఎందుకు అంటే విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణ కొనసాగుతూ ఉంది. ఆ బెల్టు షాపులు నివారించాల్సిన ఎక్సైజ్ అధికారులే వారికి నచ్చిన విధంగా వైన్ షాపుల నిర్వాహకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని బెల్టుదందాకు అండగా నిలుస్తున్నారనే వాదనలు జోరుగా వినిపిస్తున్నాయి. విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతున్నాయి. రాత్రనకా పగలనకా సమయపాలన సైతం మరిచి అమ్మకాలు జరుపుతున్నారు. వాటిని పర్యవేక్షించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ప్రజల మధ్య జోరుగా బెల్టు షాపులు నిర్వహణపై రకరకాల మాటలు వినిపిస్తూ ఉన్నాయి. ఎక్సైజ్ అధికారులు నచ్చిన వారు బెల్టు షాపులు నిర్వహించుకోవచ్చు. నచ్చని వారు బెల్టు షాపులు అమ్మకూడదు అనే ఆటలో వినిపిస్తూ ఉన్నాయి. ఇటీవల కాలంలో వైరా ఎక్సైజ్ అధికారులు రాజకీయ నాయకుల గుప్పెట్లో బందీ అయ్యారే వాదన కూడా వినిపిస్తుంది. ఎవరు చెబితే వారిని షాపులు మూయించడం ఎవరు చెబితే వారు షాపు జోలికి పోకుండా ఉండటం ఇది వాళ్ల నైజం అయింది. గడిచిన కొద్ది రోజుల్లో ఎక్సైజ్ అధికారుల పనితీరు పలు విమర్శలకు తావిస్తుంది. కొంతమందికి వత్తాసు పలకడం అంటే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. బెల్టు షాపులు నడవకుండా చేయాలి అంటే అందరి షాపులు మూసివేయాలి. కాని అటా చేయరు మాకు కొంతమంది నాయకులు చెప్పారు. మీరు ఈ షాపులు అమ్మడానికి వీళ్లేదు అనే విధంగా ప్రవర్తన ఉంది. విచిత్ర ఏమిటంటే బెల్టు షాపుల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే ముందుగానే ఫలానా బెల్టు షాపులకు మేము వస్తున్నామని వైన్ షాపుల నుండి బెల్టు షాపులకు ముందు సప్లై చేసి నిర్వాహకులకు సమాచారం ఇస్తారు. ఇచ్చిన తర్వాత వారు తనిఖీలకు బయల్దేరతారు. ఇది అధికారుల పని తీరు, మరో పక్క వైన్ షాపుల నిర్వాహకులకు కనుసైగల్లోనే బెల్టు దందాలు కొనసాగుతూ ఉన్నాయి. వైరా మున్సిపాలిటీలో మూడు వైన్ షాపులు ఉన్నాయి. రూరల్‌లో రెండు వైన్ షాపులు ఉన్నాయి. బెల్టు దందాకు సపరేటు టీమ్‌లను ఏర్పాటు చేశారు. అధికార పార్టీ పేరును సైతం వాడుకుంటున్నారు. రాజకీయ నాయకుల పేర్లు వాడుకుంటున్న బెల్టు దొంగలం ఎవరు, వాస్తవంగా అధికార పార్టీ నేతలు చెప్పారా? వారికి తెలియకుండానే వారి పేరును వాడుకుంటున్నారా? ఎక్సైజ్ అధికారులు వాస్తవాలు తెలుసుకోకుండా వత్తాజు పలుకుతున్నారా? మరి కొంతమంది రాజకీయ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారా? అనేది కూడా ఇప్పుడు జోరుగా చర్చ కొనసాగుతుంది. ప్రజల నోట ఎక్సైజ్ కమీషనర్ జర వైరాలో ఉన్న బెల్టు దందాపై మీరైనా మౌనం వీడండి వారినైనా మౌనం వేయడం అని చెప్పండి తెలుపుతున్నారు.

సింగరేణి కంపెనీ క్వార్టర్లు అన్యాక్రాంతం

ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్

ప్రజాపక్షం/మణుగూరుః సింగరేణి మణుగూరు ఏరియాలో కంపెనీ క్వార్టర్లలో ప్రైవేటు వారు యదేచ్ఛగా నివాసం ఉంటున్నారని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై రామ్ గోపాల్ ఆరోపించారు. పివి కాలనీ కామ్రేడ్ కేఎల్ మహేంద్ర భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మణుగూరు ఏరియా కంపెనీ క్వార్టర్లలో ప్రైవేటు వారు యదేచ్ఛగా నివాసం ఉంటున్నారని, విచ్చలవిడిగా ఆక్రమించుకొని అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారని అన్నారు. కంపెనీ క్వార్టర్ లో కార్మికులు నివాసం ఉంటే మాత్రం పీనల్ రెంట్, చార్జి సీట్లు, పవర్ కట్, వాటర్ కట్ అంటూ మేనేజ్మెంట్ కార్మికులను వేధిస్తున్నారని అన్నారు. సింగరేణి కంపెనీ కొరకు కష్టపడి పని చేసే కార్మికులను కాదని ప్రైవేటు వారికి అన్ని సౌకర్యాలు కలుగజేస్తూ అక్రమంగా కంపెనీ క్వార్టర్లలో నివాసానికి అనుమతిస్తున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న క్వార్టర్ ని టెంపరరీ అలాట్మెంట్ కొరకు కార్మికుడు దరఖాస్తు చేసుకుంటే వంద కండిషన్లు, షరతులు, అభ్యంతరాలు తెలియజేస్తున్న అధికారులు యదేచ్ఛగా విచ్చలవిడిగా ప్రైవేటు వారు నివాసం చేస్తూ సింగరేణి కార్మికుడు అనుభవించవలసిన సౌకర్యాలు ప్రైవేటు వారు అక్రమంగా అనుభవిస్తుంటే ఎలా ఊరుకుంటున్నారని ప్రశ్నించారు. మేనేజ్మెంట్, సెక్యూరిటీ వారు, ఎస్టేట్ వారికి అక్రమంగా సింగరేణి కంపెనీ క్వార్టర్లలో నివాసం ఉండే ప్రైవేట్ వారు వారి కళ్ళకి కనబడటం లేదా? ఇది ఎలా సాధ్యపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ మల్లెల రామ నరసయ్య, ఆఫీస్ బేరర్స్ ఆధర్ల సురేందర్, ఆవుల నాగరాజు, ఫిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, ఈసం శ్రీనివాసరావు, ఆంతోని రవికుమార్, జానకి ప్రసాద్, ఇమాముద్దీన్, నాగుల సతీష్, ఎం. నాగరాజు, కె. రమేష్, అన్వర్ బేగ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాళీమాత ఆలయ పునఃప్రతిష్ఠకు కేంద్ర మంత్రి సానుకూల స్పందన

ఆలయానికి ప్రత్యామ్నాయ స్థలం, పరిహారం కేటాయించాలి
జిల్లా కలెక్టర్‌కు ఆదేశం
భక్తుల మనోభావాలను గౌరవిస్తూ నిర్ణయం తీసుకోవాలని లేఖ

ప్రజాపక్షం/మణుగూరుః మణుగూరు మండలంలోని చారిత్రాత్మక శ్రీ కాళీమాత ఆలయ తరలింపు మరియు పునఃప్రతిష్ఠా పనులపై కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. బి.టి.పి.ఎస్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా 55 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం తొలగింపుకు గురవుతున్న నేపథ్యంలో, ఆలయ కమిటీ విన్నపాన్ని పరిశీలించిన మంత్రి తక్షణమే చర్యలు చేపట్టారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్‌కు అధికారికంగా లేఖ పంపడం జరిగింది. రైల్వే లైన్ నిర్మాణం కారణంగా ఆలయాన్ని ప్రస్తుత ప్రాంతం నుండి తరలించాల్సి ఉన్నందున, శాస్త్రోక్తంగా పునఃప్రతిష్ఠించడానికి తగిన ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని మంత్రి కోరారు. ఆలయ నిర్మాణానికి మరియు తరలింపుకు అవసరమైన నష్టపరిహారాన్ని కూడా నిబంధనలప్రకారం అందించాలని సూచించారు. గత 55 ఏళ్లుగా ఈ ప్రాంత భక్తుల ఆరాధ్య దైవంగా ఉన్న కాళీమాత ఆలయానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరియు భక్తుల సెంటిమెంట్లను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి కలెక్టర్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు. ఆలయ ట్రస్టీ ఉప్పల సత్యనారాయణ శాస్త్రి గారి కుమారుడు ఉప్పల శ్రీఖర్ మరియు హిందూ బంధువు గడ్డం రాము అందించిన విన్నపం మేరకు మంత్రి స్పందిస్తూ, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం పట్ల ఆలయ కమిటీ సభ్యులు మరియు మణుగూరు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా..!

- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. విచ్చల విడిగా అక్రమంగా ఇసుక తోలకాలను జోరుగా కొనసాగిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా భారీ ఎత్తున ఇసుక తరలించుకుపోతున్నారు. పెద్ద మొత్తంలో ప్రభుత్వ సంపద దోపిడీ చేస్తూ వెనకేసుకొంటున్నారు. అక్రమంగా దోచుకొన్న అర్థిక పలుకుబడితో అధికారులను మచ్చిక చేసుకొంటున్నారు. మండల పరిధి నాగారం పంచాయితీ పరిధి సమీప మొర్రేడువాగును అడ్డా చేసుకొన్న ఓరాజా తన ఆర్థిక పలుకుబడితో గ్రామ సర్పంచ్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ధర్జాగా అక్రమ పర్వానికి తెరలేపారు. అడ్డు వచ్చిన వారిని తన కిరాయి మనుషులతో భయభ్రాంతులకు గురి చేస్తూ ఎదురుదాడి చేస్తారని స్థానికులు భయపడుతున్నారని తెలుస్తోంది. ధర్జాగా వాగులోకి రోడ్ నిర్మించి ఏకంగా జేసిబి లాంటి భారీ యంత్రాలతో మొర్రేడును తోడేస్తూ ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రతి రోజు 20 నుండి 30 టిప్పర్ లారీకు లోడ్ చేస్తున్నారు. అనంతరం పాల్వంచ, కొత్తగూడెం, ఖమ్మం తదితర పట్టణాలకు తరలిస్తూ పెద్ద మొత్తంలో వెనకేసుకొంటున్నారు. ప్రతీ రాత్రి అధిక లోడ్‌తో వెళుతున్న టిప్పర్ లారీల శబ్దాలతో నిద్రలేని రాత్రులను గడుపుతున్నామని పలువురు వాపోతున్నారు. అంతర్గత రహదారులు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా అటువైపు కన్నెత్తి చూడకపోవటంతో అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా మైనింగ్ శాఖ అధికారులు జిల్లాలో ఉన్నారా లేదా అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి

- కలెక్టర్ పట్టించుకోవాలి సర్పంచ్ : ఈ విషయంపై ఫోన్ ద్వారా సర్పంచ్ స్వప్న వివరణ కోరగా నాగారం గ్రామంలో ప్రతీ రోజు ఇసుక అక్రమ రవాణా సాగుతుందన్నారు. అక్రమంగా ఇసుక తోడటంతో భూగర్భ జలాలు అడుగంటుతాయని అన్నారు. ఇసుక తోలకాలు నిలిపివేయాలని పలువార్లు వారించినా పట్టించుకోవటం లేదని తెలిపారు. చేసేదేమి లేకపోవటంతో నేనే వాగు దగ్గరకు వెళ్ళి జేసిబి అడ్డుకొన్నామని చెప్పారు. దీనిపై అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఒకనైనా నాగారంలో సాగుతున్న అక్రమ ఇసుక పర్వంపై జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

- తహశీల్దార్ వివరణ : ఈ విషయంపై తహశీల్దార్ దారా ప్రసాద్ వివరణ కోరగా రాత్రి మొర్రేడు వాగు నుండి ఇసుక తరలిస్తున్నారని మాకు సమాచారం వచ్చిందన్నారు. మా సిబ్బందికి పంపించామని, ఓ చైన్ జేసిబి వాహనం పట్టుకొని సీజ్ చేశామని చెప్పారు.

సోంపల్లి గ్రామ పంచాయితీలో ఎంపీడీవో పర్యటన

ప్రజాపక్షం/బూర్గంపాడు: సోంపల్లి గ్రామ పంచాయితీలో ఎంపీడీవో జములారెడ్డి బుధవారం పర్యటించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయితీలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం, ఇందిరమ్మ ఇళ్లు, కోళ్ల షెడ్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయితీ భవనం త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయితీ భవనం పూర్తి అయితే గ్రామ ప్రజలకు ఓకే చోట పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని, అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. నిర్మాణంలో నాణ్యత, పారదర్శకతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని లబ్దిదారులకు మరియు అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని పటిష్టమైన గృహాలను నిర్మించుకోవాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద నిర్మాణంలో ఉన్న కోళ్ల షెడ్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు లబ్దిదారుడు బర్ల వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తాటి లక్ష్మి , ఉప సర్పంచ్ పండగ సౌజన్య, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పంచాయితీ కార్యదర్శి భూక్య వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండగ వెంకటేశ్వర్లు, ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి, వార్డు సభ్యులు కనుకు మోహన్‌రావు, కణితి తిరుపతి, సోడే ఆదిలక్ష్మి , గ్రామ పంచాయితీ సిబ్బంది పెంకే దారుగ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

ప్రజాపక్షం/బూర్గంపాడు : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగింది. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రథమ సంవత్సరంలో 239 మంది విద్యార్థులకు గాను 233 మంది విద్యార్థులు హాజరై పరీక్షను వ్రాయగా 3 ముగ్గురు గైరుహాజరయ్యారు. ఈ పరీక్ష కేంద్రాన్ని బుధవారం ఎస్ఐ మేడా ప్రసాద్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలకు సమీపంలో స్టేషనరీ, జిరాక్స్ సెంటర్లను పరీక్ష పూర్తయ్యేంత వరకు తెరవరాదనే ఆదేశాలను జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రిన్సిపల్ చిన్నా మాట్లాడుతూ ఒక్క నిమిషం నిబద్దనను ఎత్తివేసి ఈ సారి విద్యార్థులకు నిర్ణీత సమయానికి ఐదు నిమిషాల వెసులుబాటు కల్పించారు. 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల తర్వాత కూడా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించనున్నారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థులు కనీసం 30 నిమిషాలముందు చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. నేడు జరిగే ద్వితీయ సంవత్సరంలో 145 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని చక్కగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలంటూ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ చిన్నా, బూర్గంపాడు ఎస్ఐ మేడా ప్రసాద్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాపక్షం/కారేపల్లి: కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ దిశా కమిటీ మెంబర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు లకావత్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు ఖమ్మం జిల్లాకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు వస్తున్నారని, ఉదయం 9గంటలకు హైదరాబాద్ నుండి ఖమ్మంకు బయలుదేరుతారని తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు ఖమ్మం అర్బన్ మండలం వెలుమట్లలోని భూదాన్ భూముల్లో గుడిసెల కూల్చివేత బాధితులను స్వయంగా ఆయన పరామర్శిస్తారని, అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారని తెలిపారు. సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అనతికాలంలోనే అరుదైన గౌరవం

-దిశ కమిటీ సభ్యురాలిగా సర్పంచ్ హేమలత

ప్రజాపక్షం/కారేపల్లి: పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని చందంగా సర్పంచిగా ఎన్నికైన స్వల్ప వ్యవధిలోనే గ్రామీణాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తిస్తూ జిల్లా దిశ కమిటీ సభ్యురాలుగా పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలతకు అరుదైన గౌరవం దక్కింది. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పంచాయితీ సర్పంచిగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో హేమలత బాలాజీ గెలుపొందారు. పదవి చేపట్టినప్పటి నుండి గ్రామ పంచాయితీలో త్రాగునీటి సదుపాయం, రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు. సర్పంచ్ నాయకత్వంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపారు. జిల్లా దిశ కమిటీలో సభ్యురాలిగా ఆమె ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సమస్యలను జిల్లా స్థాయిలో ప్రస్తావించే అవకాశం లభించిందన్నారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు, పథకాలు అందే అవకాశ ఉందని తెలిపారు.

పెసర పంటపై క్షేత్ర ప్రదర్శన

ప్రజాపక్షం/కూసుమంచి: మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం క్రింద సాగు చేసిన పెసర పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పు దినుసుల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పెసర పంటకు సంబంధించిన చీడపీడలపై అవగాహన కల్పించారు. అనంతరం పెసర పంటను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ బాబా, వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాపక్షం/కూసుమంచి: మండల పరిధిలోని పాలేరు గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరుగుతుందని, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరచుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన ఆహారం లభిస్తుందని, జీవన ఎరువులు వర్మీ కంపోస్ట్ గోమూత్రం పుల్లటి మజ్జిగ బ్రహ్మాస్త్రం ద్రవ జీవామృతం నీమాస్త్రం, దశపర్ణిక వంటి ద్రావణాల తయారీ గురించి రైతులకు తెలియజేశారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను అందించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్ వ్యాపారులకు లయన్స్ క్లబ్ చేయూత

ప్రజాపక్షం/సత్తుపల్లిః సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో బుధవారం రోడ్ల వెంట గల చిరు వ్యాపారులకు నిలువనీడ కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా గొడుగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్స్ అభివృద్ధి, విస్తరణ విభాగం (జీఈటి) భాద్యులు మందపాటి ప్రభాకర్‌రెడ్డి, సత్తుపల్లి జోన్ చైర్మన్ రమేష్, సత్తుపల్లి క్లబ్ అధ్యక్షులు గోగడ రమేష్, జంగా సత్యనారాయణ, లయన్స్ క్లబ్ మేధా భాద్యులు పసుపులేటి నాగేశ్వరరావు, మిద్దెశ్రీను, వలి పాల్గొన్నారు.

బకాయిలను సత్వరమే చెల్లించండి

-పెన్షనర్ల మరణాలను నిలువరించండి
-ఎస్‌జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలను సత్వరమే చెల్లించి వారి మరణాలను నిలువరింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ఎస్‌జిపిఏటి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గల ధర్నాచౌక్ వద్ద చేపట్టిన మూడవ రోజు శిక్షా శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో ప్రారంభమైన పెన్షనర్ల ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా రోజు రోజుకు బలోపేతమవుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పెన్షనర్ల ఉద్యమానికి మద్దతునిస్తున్నాయని పరిశ పుల్లయ్య తెలిపారు. రాబోయే వార్షిక బడ్జెట్‌లో పెన్షనర్ల బకాయిల కోసం రూ. 20వేల కోట్లు కేటాయించాలని, ప్రతి నెల ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిల చెల్లింపుకై నెలకు రూ. 500 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పెన్షనర్లకు డిఏ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని, వెల్‌నెస్ సెంటర్లలో వసతులు మెరుగుపర్చాలని, మార్కెట్ కమిటీ, గ్రంథాలయ పెన్షనర్లకు ట్రెజరీ ద్వారా పెన్షన్ చెల్లించాలని కోరారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పేరును ఎంప్లాయిస్ పెన్షనర్స్ హెల్త్ స్కీమ్ (ఈపిహెచ్ఎస్)గా మార్చి పెన్షనర్ల సంఘాల నుండి ఆరుగురికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పెన్షనర్లు రానున్న రోజుల్లో మరింతగా ఉద్యమించడానికి సిద్ధమయ్యారన్నారు. ఎస్‌జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, పోలీస్ అధికారుల సంఘం నాయకులు ఆర్. రాధాకృష్ణమూర్తి, వెంకటనారాయణ, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె కరీం, విశ్రాంత ట్రెజరీ అధికారి ఫణిరాజ్‌కుమార్ దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలకు సంఘీభావం తెలిపి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయల రవికుమార్, కనపర్తి వెంకటేశ్వర్లు, పెదమాళ్ల సత్యనారాయణ, కొలికొండ శరత్‌బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, ఎం. రామారావు, రామకోటేశ్వరరావు, విద్యాసాగర్, కనకదుర్గ, ఉషారాణి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజకు వినతి పత్రాన్ని సమర్పించారు.

రెజొనెన్స్‌లో ఫేర్‌వెల్ డే

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని శ్రీ నగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక (ఫేర్‌వెల్ డే) ఘనంగా నిర్వహించారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రదీప్‌కుమార్, పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూరపాటి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో తల్లిదండ్రులు, గురువుల పాత్ర చాలా గొప్పదన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల శ్రద్ధవహించాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి లు మాట్లాడుతూ తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులను చక్కటి ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ మంచి మార్కులు సాధించి ర్యాంకులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే జారే

ప్రజాపక్షం/అశ్వారావుపేట : రాబోయే మూడేళ్లలో అశ్వారావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. మండలంలోని వినాయకపురం, ఆసుపాక, నందిపాడు, కోయరంగాపురం, గుమ్మడపల్లి, బచ్చువారిగూడెం, నారాయణపురం, గాండ్లగూడెం, అనంతారం, మళ్లాయిగూడెం, కేశప్పగూడెం, ఊట్లపల్లి, అశ్వారావుపేట మున్సిపాలిటీ, పాతనారివారిగూడెం, మద్దికొండ గ్రామపంచాయతీల పరిధిలో వివిధ గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పూర్తి చేసిన సిసి రోడ్లను అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగా నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్వయం సహాయక సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోదు, పంచాయతీ రాజ్ డిఇ శ్రీధర్, ఎఇ అక్షిత్, ఆర్‌డబ్ల్యుస్‌డిఇ సాల్మన్, ఎఈ సతీష్, అంగన్వాడీ అధికారులు, సర్పంచ్‌లు, ఉప సరచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి చదివేలా బోధన అభ్యాసన ప్రక్రియలు కొనసాగించాలి

-జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్‌రెడ్డి



ప్రజాపక్షం/ మధిర : ప్రతి విద్యార్థి చదివేలా బోధన అభ్యసన ప్రక్రియలు కొనసాగించాలని ఉపాధ్యాయులకు జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పెసర ప్రభాకర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను అకాడమిక్ సందర్శనలో భాగంగా ఆయన సందర్శించారు. దీనిలో భాగంగా ఉన్నత పాఠశాలలో తరగతి గది పరిశీలన, ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని ఫౌండేషన్ లెర్నింగ్ సర్వే కోసం జరుగుతున్న సన్నద్ధతను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో రెండు మూడవ తరగతి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించిన అనంతరం వర్క్ బుక్‌లను కరెక్షన్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రతి తరగతిలోని ప్రతి విద్యార్థి చదివేలాగా ప్రోత్సహించాలని విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన అభ్యసన ప్రక్రియలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్చి రైతులు యార్డుల్లో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న సదుపాయాలను మిర్చి రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మిర్చి రైతులు మిర్చి పంటను ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు తీసుకువచ్చినప్పుడు పంట కొనుగోళ్లు, అమ్మకం జరిగే వరకు మార్కెట్ కమిటీలో అందుబాటులో ఉన్న షెడ్లలో నిల్వ చేసుకోవచ్చునని తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌కు తీసుకు వచ్చిన పంట తడిసిపోకుండా యార్డులలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను ఉపయోగించుకోవాలన్నారు. మిర్చి పంటను రైతులు బయట ప్రదేశాల్లో విక్రయించకుండా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించామని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉన్నతశ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ సెల్ నెం. 7330733375 (ఉదయం వేళల్లో), సహాయ కార్యదర్శి వీరాంజనేయులు సెల్ నెం. 7330733383 (రాత్రివేళల్లో), ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రామారావు (సూపర్‌వైజర్) సెల్ నెం. 7330733408 అందుబాటులో ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాపక్షం/వైరా: వైరా మండల రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎస్ఎంఏఏం పథకం క్రింద వ్యవసాయ పరికరాలకు ప్రభుత్వం సబ్సిడీ అమలు చేస్తుందని వైరా మండల రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ తెలియజేశారు. ఈ స్కీమ్‌లో సీడ్ కమ్ ఫెర్టీ డ్రిల్3, పవర్ వీడర్ 4, కల్టివేటర్స్ ఎంబి ప్లఫ్, కేజ్ వీల్స్ రోటే పడ్లర్ 56, బ్రష్ కట్టర్ 1, స్ప్రాటెల్లర్ 2, మెజ్ షెల్లర్ 1 ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు 50% సబ్సిడీ, ఇతరులకు 40% సబ్సిడీ వర్తిస్తుంది. కావున రైతులు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారం, పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్సులు, పాస్ ఫొటో, ట్రాక్టర్ ట్రాక్టర్ ఫర్ అగ్రికల్చర్ పర్పోస్ 5 సెట్స్ తీసుకొని రావాలి. దరఖాస్తు చివరి మార్చి2, వైరా వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ సాధించిన గరికపాడు విద్యార్థికి అభినందనలు

ప్రజాపక్షం/వైరా: ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ ఫలితాలను 202526 సంవత్సరానికి గాను బుదవారం వెలువడ్డాయి. ఈ ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థి దేవరకొండ యశ్వంత్(8వ తరగతి) ఎంపికయ్యాడు అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. అలాగే మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, ఎన్ఎంఎంఎస్ కోసం నిత్యం పరితపించే మన జె.యాకోబ్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలియపారు. అలాగే గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి , పాఠశాల చైర్మన్ గంగదేవుల తిరుపతమ్మ, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాపక్షం/ మధిర : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు గత నవంబర్‌లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్ష నందు మధిర మండల విద్యార్థులు తమ సత్తా చాటి ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన వేముల నర్సింహారావు, పూల జస్వంత్ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం చెరుపల్లి శ్రీధర్ తెలిపారు. ప్రొవిజినల్‌గా ఎంపికైన విద్యార్థులు తదుపరి సెలక్షన్‌లో కూడా ఉన్నట్లయితే ప్రతి సంవత్సరం రూ.12వేలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఉపకార వేతనాలు అందుతాయని హెచ్ఎం తెలిపారు. అలాగే మదుపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన దునుకు ఆకాశ్, నాగరామ్ సాయి ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలో సత్తా చాటి జాతీయస్థాయి ఉపకార వేతనానికి అర్హత సాధించినట్లు హెచ్ఎం తోట నర్సింహారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాఠశాలల సిబ్బంది అభినందించారు.

గ్రామాల అభివృద్ధిలో ఉపాధి హామీ పనులు కీలకం

ప్రజాపక్షం/ మధిర : గ్రామాల్లో అభివృద్ధి జాతీయ ఉపాధి హామీ పథకం పనులు కీలకమని రాయపట్నం సర్పంచ్ కంచం గోపి అన్నారు. బుధవారం గ్రామంలోని జరగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని సూచించారు. కూలీల మధ్య ఎటువంటి తారతమ్యాలు లేకుండా అందూ ఒకే తాటిపై ఒకే కుటుంబంలా ఉండి కలిసికట్లుగా పని పూర్తి చేయాలన్నారు. గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యులవుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో కెటిఆర్ పర్యటన

-వెలుగుమట్ల బాధితులను పరామర్శించనున్న కేటిఆర్
-పేదల ఇండ్లపై బుల్‌డోజర్లతో దాడి దుర్మార్గం
-ఎంఎల్‌సి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఖమ్మంలో నేడు పర్యటించి వెలుగుమట్ల భూదాన్ బాధితులను పరామర్శిస్తారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ తెలిపారు. బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌సి తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 25 నెలల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద చల్లే కార్యక్రమాలకు తెర లేపిందన్నారు. కేసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. లగచర్లలో గిరిజన సోదరుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులు, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులను అని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇండ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారన్నారు. ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల పరిధిలో అత్యంత అమానుషంగా భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది గత కొన్నేళ్లుగా నివసిస్తున్న వందలాది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. వేలాది మంది పోలీసులతో యుద్ధ వాతావరణాన్ని సృష్టించి మీడియాను కూడా అనుమతించకుండా బుల్‌డోజర్లతో పేదల ఇండ్లను కూల్చివేయడం దుర్మర్గమైన చర్య అన్నారు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం వచ్చి వెలుగుమట్ల బాధితులను పరామర్శించి ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తారని తెలిపారు. వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిఆర్ఎస్ ఖమ్మంజిల్లా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కేటిఆర్‌తో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, వీరన్న, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మగ్బూల్, బిచ్చాల తిరుమలరావు, తాజుద్దీన్, ప్రసాద్, హన్మంతరావు, మురళికృష్ణ, రఫీ పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతో విద్యార్థులకు నూతన అవకాశాలు

ప్రజాపక్షం/పాల్వంచ : సాంకేతిక విద్యలో నైపుణ్యత సాధించిన విద్యార్థులకు నూతన అవకాశాలు తానంతట అవే వెతుక్కుంటూ వస్తాయని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ అన్నారు. మండల పరిధి లక్ష్మిదేవిపల్లిలోని ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ల అసెంబ్లింగ్, కాన్ఫిగరేషన్ పై ప్రాయోగిక శిక్షణ అంశంపై మొదటి రోజు సింపోజియం బుధవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రన్సిపాల్ మాట్లాడుతూ సాంకేతిక తలో మెళుకువలు, ప్రాయోగిక నైపుణ్యాలు విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. అనంతరం ఎర్త్ సైన్స్ యూనివర్సిటి ప్రొఫెసర్ కిషోర్ కుమార్ మాట్లాడతూ నేటి డిజటల్ యుగంలో ప్రాయోగిక నైపుణ్యాలు అత్యంత ముఖ్యమన్నారు. కంప్యూటర్ అసెంబ్లింగ్ మరియు కాన్ఫిగరేషన్ శిక్షణ పొందటం ద్వారా విద్యార్థులకు ఉపాధి అవగాశాలు పెరుగుతాయని తెలిపారు. నిరంతరం విస్తరిస్తున్న నూతన సాంకేతికను అందిపుచ్చుకొంటూ ముందుకు సాగాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ ప్రతీ విద్యార్థికి అవసరమన్నారు. కావునా దీనిపై పట్టు సాదించాలని, మదర్‌బోర్డ్, ప్రాసెసర్, ర్యామ్, స్టోరేజ్ పరికరాల అమరికలో ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమని, సిస్టమ్ ఇన్‌స్టాలేషన్,డ్రైవర్ సెటప్, ట్రబుల్ షూటింగ్ వంటి నైపుణ్యాలు విద్యార్థులను స్వయం ఉపాధి దిశగా తీసుకెళ్తాయని చెప్పారు. ప్రాక్టికల్ అనుభవంతోనే సాంకేతిక విద్యలో రాణిస్తారని పేర్కొన్నారు. కావునా ప్రతీ విద్యార్థి సాంకేతిక విద్యలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి వి. నరసింహ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జే. మాధవి, కన్వీనర్‌గా కే. రాంబాబు వ్యవహరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరి పారెల్లి శ్రీనివాస్, కో కన్వీనర్ డి. రమేష్, టి. అరుణ కుమారి, కొండలరావు, వేముల కోటేశ్వరరావు, శెట్టి స్వరూపరాణి, నియాజ్‌ఫర్వీన్, ఎన్. శ్రీదేవి, పి. రమేష్, పవన్, ఈ. శ్రీను, భాను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకులకు పరామర్శ

ప్రజాపక్షం/వైరాః వైరా మండల స్నానాల లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ అమ్మిక రామారావు, జిల్లా నాయకులు కామినేని శ్రీనివాసరావులను బుదవారం బిఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, బాణాల వెంకటేశ్వరరావు పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఇటీవల పాము కాటుకు గురై వైరాలో నరేన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ అమ్మిక రామారావును, ఇటీవల అనారోగ్యానికి గురై స్వగృహం సిరిపురం(కెజి)లో ఉన్న కామినేని శ్రీనివాసరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల ముస్లీం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ సైదా, వీసం శ్రీనివాసరావు, మాజీ డైరెక్టర్ కొమరవెల్లి వెంకటేశ్వర్లు, మద్దెల నర్సింహారావు ఉన్నారు.

బేబీ మౌనిక మృతికి నిరసనగా శాంతియుత ర్యాలీ

ప్రజాపక్షం/సత్తుపల్లిః నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో జరిగిన అగ్రవర్ణ దాడిలో అసువులు బాసిన చిన్నారి బేబీ మౌనిక మృతికి నిరసనగా సత్తుపల్లి పట్టణంలో మంగళవారం రజక సంఘం అధ్యక్షుడు విరివాడ నాగభూషణం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ర్యాలీ చేపట్టిన రజకులు రింగు సెంటర్ మీదగా బాలాజీ థియేటర్, పాత సెంటర్ నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారి ఆత్మకు శాంతిని కోరుతూ కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు నారాయణవరపు శ్రీనివాస్, విరివాడ నాగభూషణం, నిమ్మటూరి రామకృష్ణ, పాలకొల్లు శ్రీనులు మాట్లాడుతూ అగ్రకుల సర్పంచ్ అహంకారంతో చేసిన దాడిలో అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం బాధాకరమని, చిన్నారిని హత్య చేసిన అగ్రకుల పెత్తందారులపై తెలంగాణ పోలీస్ ఇప్పటివరకు కేసులు నమోదు చెయ్యకపోవడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే అగ్రకుల పెత్తందారి సర్పంచ్, హత్య,దాడిలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై హత్య కేసుతో పాటు అటెం టు మర్డర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు. త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుసుకొని సంఘీభావం తెలుపుతామని, ఈ విషయంపై ఎంతవరకైనా పోరాడడానికి సత్తుపల్లి రజక సంఘం సిద్ధంగా ఉందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లంకొండ రాము, పంతంగి నరసింహారావు, పంతంగి మారుతి, ఈలప్రోలు రామ్మూర్తి, చింతల సత్యనారాయణ, కోటా సత్యనారాయణ, నిమ్మగడ్డ శ్రీకాంత్, తెలగారపు అప్పారావు, మరికంటి శ్రీను, టోపి శ్రీను కందుకూరి మారేశ్వరరావు, తెలగారపు సతీష్, రేగళ్ళ నాగేశ్వరరావు, గజ్జల శ్రీను, రాయల కోటేశ్వరరావు, కావేటి అప్పారావు, పంతంగి చెన్నకేశవ, రేగుమూడి చెన్నారావు, గుంపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బఫర్ జోన్‌లో ఉన్న ఇళ్లు ఖాళీ చేయండి

ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండలం లోని గొల్లగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని చింతిర్యాల క్రాస్ రోడ్‌లోని ప్రజలతో ట్రైనీ ఐఏఎస్ సౌరబ్ శర్మ మాట్లాడారు. చింతిర్యాల క్రాస్ రోడ్‌లోని భార జల కర్మాగారం నివాస సముదాయాల ప్రహరీకి ఆనుకుని ఉన్న నివాస సముదాయాలను తొలగించుటకు ఆ ప్రహారీ నుండి 5 అడుగులు వరకు ఏ నిర్మాణం ఉన్నా తొలగించాలని గ్రామ ప్రజలకు సూచిస్తూ అధికారులను మార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మా ఇండ్లను తొలగించొద్దని ఐఏఎస్ సౌరబ్ శర్మకు గ్రామ ప్రజలు వేడుకోలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు గొల్లగూడెం సర్పంచ్, ఉప సర్పంచ్ కొండు సోమయ్య, బొల్లినేని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులను అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వారి బృందం, కళాశాల బృందంతో హాల్ టికెట్లను పూర్తిగా పరిశీలించిన తర్వాత పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. బుధవారం పరీక్షకు 89 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు అవుతారని డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బి గీత అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ చీఫ్ సూపర్డెంట్ శేషుబాబు మాట్లాడుతూ మొదటి రోజు తెలుగు, సంస్కృతం, హిందీ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, సీసీ కెమోరాల పర్యవేక్షణలో పకడ్బందీగా పరీక్షలు జరుగుతున్నాయని, పరీక్షలు నిర్వహణలో ఎటువంటి జాప్యం లేకుండా తగు ఏర్పాట్లు చేశామని 9గంటల వరకు విద్యార్థులను అనుమతిస్తామని ప్రభుత్వం నిమిషం నిబంధనలను తీసివేయడంతో ఆలస్యమైన విద్యార్థులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతిస్తామని ఈ పరీక్షలు నేడు ప్రారంభమై పరీక్షలు మార్చి 13తో ముగుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిట్టింగ్ స్క్వాడ్ కిరణ్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భద్రయ్యకు ఘన సన్మానం

ప్రజాపక్షం/అశ్వాపురం : అశ్వాపురం మండలానికి చెందిన రైతు చిగురుపాటి భద్రయ్య వరి పంటను ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో సాగు చేసి రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మకమైన స్టేట్ రైతు రత్న అవార్డు అందుకోవడం పట్ల ఎంఎల్‌పి పాయం వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మణుగూరులోని ఎంఎల్‌పి క్యాంప్ కార్యాలయంలో భద్రయ్యని ఎంఎల్‌పి ఘనంగా సన్మానించి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ప్రకృతి వ్యవసాయం రైతుల ఖర్చులను తగ్గిస్తూ, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి దోహదపడుతుందని ప్రకృతి సేద్యం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మండల ప్రముఖులు పాల్గొన్నారు.

డాక్టర్ కాపా చంద్రకళ, మురళీకృష్ణకు సన్మానం

ప్రజాపక్షం/వైరాః వైరా పురపాలక సంఘం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పురపాలక సంఘం చైర్పర్సన్ కాపా చంద్రకళ, మురళీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నారపనేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవి.నాగేశ్వరరావు, పట్టణ కాంగ్రేస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, 18వ వార్డు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు తేళ్లూరి వీరయ్య,షేక్ రహీం(పండు) తదితరులు పాల్గొన్నారు.

ఏసిపి సారంగపాణిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య నాయకులు

ప్రజాపక్షం/వైరాః వైరా ఏసిపి సారంగపాణిని వైరా ఆర్యవైశ్య నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, ఆర్య సంఘం జిల్లా నాయకులు గజ్జల కృష్ణమూర్తి, నూకల ప్రసాదరావు, వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, సెక్రటరీ కొల్లా రాంబాబు, గజ్జల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్లను కూల్చడం అమానుషం

-సిపిఐ(ఎంఎల్)ఎన్డి నేతలు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం భూదాన్ భూముల్లో గత ఎనిమిదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను ప్రభుత్వం కూల్చివేయడం అమానుషమని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం సంయుక్త జిల్లా కమిటీ కార్యదర్శి కందగట్ల సురేందర్, ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాతా సత్యనారాయణ లు తెలిపారు. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం పివోడబ్ల్యూ నాయకురాలు భట్టు లలిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కందగట్ల సురేందర్, తాతా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గత ఎనిమిదేళ్లుగా 600 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కూడా వీరి జీవన పరిస్థితిని అర్థం చేసుకుని కొన్ని పట్టాలు ఇవ్వడం, గృహాలు నిర్మిస్తామని హామీలు ఇచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూముల్లోని పేదల ఇండ్లను పోలీసులు, సైనిక బలగాలతో ఆగమేఘాల మీద కూల్చివేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఎటువంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా ఇండ్లను కూల్చడం తగదన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు ఇట్టి భూములను కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అప్పజేప్పేందుకు సిద్ధపడుతున్నారన్నారు. భూదాన్ భూముల్లోని అర్హులైన పేదలకు యుద్ధ ప్రాతిపదికన ఇండ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూదాన్ భూముల పేదల కోసం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ పోరాటాలకు మద్దతునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిలారి నాగేశ్వరరావు, కుందుల రాములు, చమన్ బాలరాజు, గజ్జల కోటయ్య, చమన్ రాజు, గజ్జల లంకయ్య, కుందుల ఉపేందర్, కుందుల రాము, శ్రీను, దుర్గాప్రసాద్, కొండలు, వెంకటమ్మ, రమణ, వెంకటేశ్వర్లు, అమ్మరాణి, రజని, లక్ష్మి నారాయణ, కోటమ్మ పాల్గొన్నారు.

భూదాన్ భూములపై చర్యలు పూర్తిగా చట్టబద్ధం

-రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షణ
-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వెలుగుమట్ల గ్రామ సర్వే నెం. 147, 148, 149 లలోని భూదాన్ భూములపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైనవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31.07 ఎకరాల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు రూ. 250 కోట్లకు పైగా ఉంటుందన్నారు. భూదాన్ బోర్డ్ భూమిని సిసిఎల్ఎ, హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 24న కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డ్ రెవెన్యూ శాఖ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగు చూశాయని ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. హైకోర్టు స్టే ఉన్న నిర్మాణాలను మినహాయించి మిగిలిన భూమిని ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని భవిష్యత్తు ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇండ్లు కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తరుపున తగువిధంగా న్యాయం చేయటానికి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : ప్రకృతి వ్యవసాయంపై మండల పరిధిలోని కెవి బంజర గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం కెవి బంజరలో జరిగిన కార్యక్రమంలో నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫార్మింగ్ పథకం క్రింద 120 మంది రైతులతో 120 ఎకరాల్లో వరి పంటలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె. ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూసారం దెబ్బతినకుండా, వాతావరణం కాలుష్యం లేకుండా నాణ్యమైన పంటలను పండించవచ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా పండించిన పంటలను ఆహారంగా వినియోగించడం ద్వారా రైతుల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి వివిధ పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం సేకరించిన మట్టి నమూనాలకు సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డులను రైతులకు

పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వేదవ్యాస్, రైతులు మనోహర్‌రెడ్డి, బాబులాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ స్రవంతికి సన్మానం

ప్రజాపక్షం/వైరాః కొణిజర్ల మండల పరిధిలోని కొండవనమాల గ్రామ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన తేళ్లూరి స్రవంతిని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు వైరాలోని నందిగామ యలమంద స్వగృహంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ యలమంద, అన్నమ్మ దంపతులు, ఫాస్టర్ తేళ్లూరి ప్రసాద్, మేరీ రత్నకుమారి, వేల్పుల రాజారావు, భవాని, నందిగామ మనోహర్, నందిగామ కిరణ్‌కుమార్, నందిగామ ప్రేమ్‌కుమార్, దయామని, నాగలక్ష్మి, కళ్యాణి, కారుమంచి సుదర్శనం, విక్టోరియా, కారుమంచి నీలమ్మ, బాలమర్తి నగేష్, ధనలక్ష్మి, కోటా రమా, దోర్నాల బాబు, విజయలక్ష్మి, తేళ్లూరి ఫిలిఫ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూముల్లోనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితులకు అక్కడే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ సమీపంలోని భూ దాన్ భూముల్లో గత 13 ఏళ్లుగా ఇండ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న నిరుపేద భూములను పోలీస్ యంత్రాంగంతో బుల్‌డోజర్లతో ప్రభుత్వం కూల్చడం సరైంది కాదన్నారు. పక్క ఇండ్లు, సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు పాల్పడటం సరి కాదన్నారు. భూదాన్ భూముల్లో నివసించే వారు చుట్టు పక్కల చిన్న చిన్న పనులకు వెళ్లి బతుకుతున్నవారేనన్నారు. ఒక వైపు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇస్తామని ఉచిత హామీలు ఇస్తూ ఇప్పుడు మరోవైపు ఎటువంటి ఆధారాలు లేక గుడిసెలు వేసుకున్న వారి పట్ల ఇలా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. వేల ఎకరాలను కార్పొరేట్ సంస్థలకు ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం 70 గజాల స్థలంలో ఇల్లు కట్టుకున్న పేదలపై నిర్బంధాలు విధించడం సరి కాదన్నారు. కూల్చిన ఇండ్లకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. నిర్వాసితుల పోరాటానికి సిపిఎం పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రం, భూక్యా వీరభద్రం, రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండి పద్మ, మడుపల్లి గోపాలరావు, పెరుగు సత్యనారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టెన్నిస్‌లో సర్వజ్ఞ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి ప్రభంజనం సృష్టించారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సిఎం కప్ 2025 తెలంగాణ డిస్ట్రిక్ట్ మీట్ క్రీడల్లో టేకీడల్లో టెన్నిస్ డబుల్స్ విభాగంలో పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థులు చార్విక్, ఫజల్ అత్యంత ప్రతిభ కనబర్చి కాంస్య పతాకాన్ని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి పతాకాలు, ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృడత్వానికే కాకండా మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. క్రీడల్లో గెలుపొటము సహజమని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో తమ పాఠశాలకు, జిల్లాకు గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

ప్రజాపక్షం/పెనుబల్లిః పెనుబల్లి మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని అవులూరి నవ్యశ్రీ ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కి ఎంపిక అయింది. ఎంపికైన నవ్యశ్రీ 8 నుండి డిగ్రీ వరకు సంవత్సరానికి 12,000 స్కాలర్షిప్ అందుకోనుంది. విద్యార్థిని ని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టీ బి రూపస్ అభినందించారు. ప్రోత్సహించిన ఉపాధ్యాయులు కోటయ్య, రాంబాబు, వినోద్ లను ఎంపికైన విద్యార్థినిని గ్రామస్తులు అభినందించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాపక్షం/వైరాః వైరాలో ఇంటర్ప్రథమ సంవత్సరం పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ముగిశాయి. వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల, తెలంగాణ గురుకుల కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 142 మంది విద్యార్థులకు గాను 137 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ముగ్గురు హాజరు కాలేదు. తెలంగాణ గురుకుల కళాశాలలో 172 మంది విద్యార్థులకు గాను 168 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. ముగ్గురు హాజరు కాలేదు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 186 మంది విద్యార్థులకు గాను 182 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నలుగురు హాజరు కాలేదు. ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ప్రజాపక్షం/వైరాః వైరా మండలం గరికపాడు గ్రామానిక ఇచెందిన శీలం వెంకటకిరణ్‌రెడ్డి అనే యువకుడు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రేస్ నాయకులు ఉన్నారు.

నిరుపేద మహిళకు ఆర్థిక చేయూత



ప్రజాపక్షం/వైరాః వైరా మున్సిపాలిటీలో భాస్కరిణి శ్రావణి అనే మహిళకు 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ దంపతులు అండగా నిలిచారు. వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న మాదినేని సునీత ప్రసాద్ వారికి రూ.2500లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి మనవంతు చేతనైనంత సాయం అందించి అండగా ఉండాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై చైర్‌పర్సన్ చంద్రకళ సమీక్ష

ప్రజాపక్షం/వైరాః వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ బుదవారం మున్సిపాల్ కార్యాలయంలో ఈ నరేష్‌రెడ్డి , ఏఈ శ్రీమన్యతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ పనులు ఎంతవరకు వచ్చాయి అనేదానిపై స్పష్టతగా తెలుసుకున్న చైర్‌పర్సన్ డాక్టర్ చంద్రకళ పనులు వేగవంతంగా సాగాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారితో తెలిపారు.